మేడే కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

కార్మికులకు ఏజే స్టాలిన్ పిలుపు

విశాలాంధ్ర-పెదగంట్యాడ: మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం లో భాగంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో జరిగే 137వ మేడే ఉత్సవాల్లో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, చిరు వ్యాపారులు, మహిళ కార్మికులు వాడవాడల జరిగే మేడే ఉత్సవాల్లో పాల్గొని కార్మికుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు ఏజె స్టాలిన్ పిలుపునిచ్చారు. మేడే 1న జరుగు కార్మిక దినోత్సవాన్ని పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవనంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ఈ మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, యేల్లేటి శ్రీనివాసరావు, జి ఆనంద్ లు పాల్గొని పార్టీ కార్యాలయం ఆధునికీకరణ లో భాగంగా పార్టీ సభ్యులు, సానుభూతి పరులు కార్యాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

రెడ్‌క్రాస్ సేవలు విస్తృతం చేయండి

కలెక్టర్ ఆశితోష్ శ్రీవాస్తవ

విశాలాంధ్ర-పాడేరు :అల్లూరి సీతారామరాజు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్, ఉప అధ్యక్షులు ఐటిడిఏ పిఓ అభిషేక్ ఐఏఎస్ వారి ఆదేశాల మేరకు శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతి గృహంలో సుమారు 25 మంది విద్యార్థినులకు ఐజనిక్ కిట్లను ట్రైనింగ్ అసిస్టెంట్ కలెక్టర్ ఆశితోష్ శ్రీ వాస్తవ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని, విటమిన్లతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల బాలికలందరూ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.అంతకముందు జిల్లా రెడ్ క్రాస్ బ్రాంచ్ ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించి రెడ్ క్రాస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రెడ్ క్రాస్ కార్యాలయం చుట్టు ప్రక్కన ఉన్న పిచ్చి మొక్కలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ అప్పారావు సభ్యులు లోహితస్, సూర్యారావు, జి గౌరీ శంకర్రావు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ద్రవ రూప డీఏపీ, యూరియా వినియోగించాలి

రైతులకు సహకార శాఖ అధికారుల సూచన

విశాలాంధ్ర బ్యూరో-అల్లూరి జిల్లా: రైతులు సాగులో ద్రవరూప నానో డీఏపీ, యూరియాను వినియోగించాలని సహకార శాఖ అధికారులు సూచించారు. ఈ మేరకు శనివారం జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ఈ ఉత్పత్తులను విరివిగా ఉపయోగించడం ద్వారా ఎరువుల తయారీలో దేశాన్ని స్వావలంబన భారత్ గా మార్చాలని రైతులకు పిలుపునిచ్చారు. దీని వల్ల దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుందన్నారు. ఇఫ్కో నానో (ద్రవరూప) డీఏపీ వాణిజ్య విక్రయాలు ఇటీవల ప్రారంభమయ్యాయి అన్నారు. ఇఫ్కో ద్రవరూప నానో డీఏపీ 500 ఎంఎల్ బాటిల్ను రూ.600కు విక్రయించనున్నారని, అదే సంప్రదాయ 50 కిలోల డీఏపీ బస్తా ధర రూ.1,350గా ఉందన్నారు. సాగులో ద్రవరూప ఉత్ప త్తులను వినియోగించడం వల్ల నాణ్యతతోపాటు దిగుబడి కూడా పెరుగుతుందని, భూసారాన్ని కాపాడుకోవచ్చన్నారు. ద్రవ రూప డీఏపీతో సాగు ఖర్చులు 6 శాతం నుంచి 20 శాతం వరకు తగ్గుతాయని చెప్పారు. అలాగే ద్రవ రూప ఎరువుల రవాణా, నిల్వ కూడా సులభం. ద్రవరూప ఎరువులు భారత్ ను స్వావలంబన దిశగా నడిపిస్తాయన్నారు. 2021-22లో 91.36 లక్షల టన్నుల యూరియా, 54.62 లక్షల టన్నుల డీఏపీ, 24.60 లక్షల టన్నుల ఎంవోపీ, 11.70 లక్షల టన్నుల ఎన్పీకే ఎరువులను దిగుమతి చేసు కున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి అని చెప్పారు. ఇఫ్కో తయారు చేసిన నానో డీఏపీకి 20 ఏళ్ల కాలానికి పేటెంట్ వచ్చినట్టు తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి బూడి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర-వి మాడుగుల: పేదల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ గ్రామీణ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో గ్రామంలోని గడపగడపకు మంత్రి ముత్యాలనాయుడు వెళ్లే వారికి ప్రభుత్వం నవరత్నాల ద్వారా అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగితెలుసు కున్నారు. గ్రామంలో వెనుకబడి ఉన్న ఎరుకల వీధిలో డ్రైనేజీ,సిసి రోడ్ల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు చేయాలని అధికారులకు ఆదేశించారు. కోడూరు గ్రామంలో 20 సంక్షేమ పథకాల ద్వారా 14,850 మందికి రూ.11,94,16,081 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని, జగనన్న ఇళ్ళు పథకం ద్వారా 199 మందికి రూ.3.58 కోట్ల రూపాయలులి విలువైన ఇంటి స్థలాలు, ఇళ్ళు నిర్మాణ వ్యయం ద్వారా లబ్ధి చేకూరిందని, ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు కోసం రూ. 70 లక్షల మంజూరు అతి త్వరలో పనుల ప్రారంభం అవుతాయని, కోడూరు మెయిన్ రోడ్డు నుండి ఎస్టీ కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంచేయాలని అధికారులను ఆదేశాలు జారీచేశారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు ఆధునీకరణకు చేసేందుకు మంత్రి హామీ ఇచ్చారు. సచివాలయం పరిధిలో ఉన్న అత్యవసర పనులను నిమిత్తం రూ. 20లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమం లో మాడుగుల ఎంపీపీ రామ ధర్మజా వైసిపి నాయకులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు శ్రీనాథ్ శ్రీనివాసరావు, పదాల అప్పలనాయుడు అప్పలరాజు చింతల మూర్తి అధికారులు ఓఎస్డి ఎంపీడీవో తదితర అన్నిశాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

రజాలలో జనసేన ఆధ్వర్యంలో జనవాణి



విశాలాంధ్ర-రాంబిల్లి : మండలం రజాల గ్రామం లో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ శనివారం సాయంత్రం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.అలాగే అధికార పార్టీ పై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైలా రాము నాయుడు, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర, యలమంచిలి రూరల్ అధ్యక్షుడు సోమునాయుడు, మండల పార్టీ కార్యదర్శి చోడపల్లి ప్రసాద్, సర్పంచ్ కరెడ్ల సూర్యప్రకాష్, చొప్ప శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు బలిరెడ్డి జనార్దన్ రావు,గ్రామ నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెల్ల దోమల నివారణ పై రైతులకు అవగాహన



విశాలాంధ్ర-రంప చోడవరం: అల్లూరి సీతరామ రాజు జిల్లా రంపచోడవరం, ఉద్యాన అధికారి యన్ రమేష్ అధ్వర్యంలో ఆర్. బి. కె సిబ్బంది, రైతులకు సర్పిలాకార తెల్ల దోమ నివారణక పై రైతుల తో పందిరి మామిడి గ్రామం లో అవగాహన కార్యక్రమం ఎర్పాటు చేశారు. తెల్ల దోమవల్ల కొబ్బరి, ఆయిల్ ఫోమ్, జామ, సపోట ఇతర పంటలకు ఎక్కువగా వ్యాపించడం వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్త డా. ఆదర్శ, డా. లలిత కామేశ్వరి, సిబ్బంది, రైతులకు సర్పిలాకార దోమల ఎలా నివారించాలో తెలిపారు.

చందనోత్సవంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం



విశాలాంధ్ర-సింహాచలం: చందనోత్సవంపై న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తాం అని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చందనోత్సవంలో రెండు అపచారాలు జరిగాయ న్నారు. ఆలయంలోపల ఆగమ శాస్త్ర పండితులతో సంప్రదిం చకుండా ఏర్పాట్ల పేరుతో గోతులు తవ్వించి తప్పుచేశారని అన్నారు స్థానాచార్యులు అభ్యంతరం చెప్పడంతో గోతులు తవ్వడం విరమించారన్నారు. అంతరాలయం లో స్వామి నిజరూపాన్ని సెల్‌ఫోన్లలో చిత్రీకరించేటప్పుడు నియంత్రించలేకపోయా రన్నారు. నిజరూప దర్శనం సోషల్ మీడియాలో ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నా మన్నారు. ఇది రాజ్యాంగంపై కుట్రగా రాజ్యాంగ ధిక్కరణగా భావిస్తున్నామ న్నారు. డిజిపికి, గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం వారు స్పందించ కపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు. టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులకి అధిక అద్దెవసూళ్లు భారంగా మారాయని అన్నారు అడ్వాన్స్ కింద అద్దె లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు.

ఇండ్ల సర్వేకు సహకరించండి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండలం నందు ప్రయారిటీ హ్యాబిటేషన్ కు సంబంధించి ఉన్నత అధికారుల ఆదేశాలమేరకు ఈనెల 25 నుండి గ్రామస్థాయి బృందాలతో ఎన్యుమరేషన్ సర్వే ప్రారంభించడం అయినదని సదరు సర్వేనందు లబ్ధిదారుల ఇండ్ల వివరములు చెట్లు ప్రహరీ గోడలు ఎన్యుమరేషన్ ప్రక్రియ ద్వారా నమోదు చేయుచున్నారని కట్టడముల విలువ అంచనా నిమిత్తం హౌసింగ్ ఆర్ అండ్ బి శాఖ నుండి అసిస్టెంట్ ఇంజనీరింగ్ పర్యవేక్షణలో మే నెల మూడో తేదీ నుండి ఏకకాలంలో సిబ్బందికి శిక్షణ నిర్వహించి వేల్యూషన్ ప్రక్రియ ప్రారంభించబడునని స్ట్రక్చర్ ప్రక్రియ వాల్యూషన్లో ఒక భాగమని సదరు ప్రక్రియతో పాటు విలువ కట్టి అంచనా నిర్వహించబడునని స్థానిక తహసీల్దార్ ఎన్ శ్రీధర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు లబ్ధిదారులు ఎవరు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని ఆయన అన్నారు.

మంచి మార్గం చూపిస్తే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారు

ప్రొఫెసర్ ముర్రు ముత్యాలనాయుడు



విశాలాంధ్ర-కె.కోటపాడు: విద్యార్థులను చిన్న నాటి నుండే సరైనమార్గంలో తీర్చిదిద్దితే అద్భుతాలు సృష్టిస్తారని నన్నయ విశ్వవిద్యాలయ విశ్రాంత వైస్ ఛాన్సెలర్, ప్రొఫెసర్ ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. స్థానిక అయ్యన్న స్కూల్లో శనివారం యు.కె.జి. గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆచార్య ముత్యాలనాయుడు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలకు ఆది గురువులు తల్లిదండ్రులేనని, ప్రతి ఒక్కరూ అదిశంకరాచార్యులవారి తల్లిదండ్రులులా, త్యాగ నిరతిని కలిగిఉండాలన్నారు. పిల్లలే మనఆస్తి అని, పిల్లలను సమాజానికి ఉపయోగపడేలా పెంచాల్సిన బాధ్యత గురువుల కన్నా తల్లిదండ్రులపైనే ఎక్కువగా ఉందన్నారు. ఈ సందర్భంగా స్వామివివేకానంద, అదిశంకరా చార్యులు, అలెగ్జాండర్ తదితరులు ఆదర్శ మహనీయుల గురించి ప్రొఫెసర్ ముత్యాలనాయుడు వివరించారు. 'చైతన్య ప్రవంతి' స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మాలిని మాట్లాడుతూ విలువైన బాల్యంపట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా శ్రద్ధ తీసుకోవాలన్నారు. రేపటి పౌరులైన నేటి బాలలు భవిష్యత్‌లో ఎలాంటి మానసిక దౌర్బల్యానికి గురికాకుండా వారితో స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలని సూచించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగాముత్యాలనాయుడు, మాలినిలు యూకేజి చిన్నారులకు పట్టాలను ప్రదానం చేశారు. అలాగే ఎలిమెంటరీ హైస్కూల్ విద్యార్థులలో పలు విభాగాలలో ఉత్తములైన పలువురుకు ప్రశంసాపత్రాలను అందజేశారు. వారిని అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ హరీష్, ఉపాధ్యాయులు సతీష్ పాల్గొన్నారు.

ఎస్‌బిఐ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకొండి



విశాలాంధ్ర-అనంతగిరి : బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ఎస్టి మేనేజర్ రఘురాం అన్నారు శనివారం మండలంలోని పెదవిడ్డ పంచాయతీ మేడపర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన రాత్రి శిబిర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక డ్వాక్రా మహిళలు యువకులతో సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ శ్రీహర్ష మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న సేవలు ను ఆయన అందరికీ వివరించారు ముఖ్యంగా డ్వాక్రా మహిళలు పొదుపు అప్పు ఖాతాలు సక్రమంగా నిర్వహించినట్లయితే వారికి సుమారు 20 లక్షల వరకు అప్పు ఇస్తే అవకాశం ఉందని ఆయన తెలిపారు ఈ అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు అలాగే ప్రతి ఒక్కరికి బీమా చాలా అవసరమని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఈ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు ఎంపీ ఎస్టి మేనేజర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ బీమాలు చేసుకొని అందరూ ధీమాగా ఉండాలని కేవలం తక్కువ సొమ్ముతో ఈ బీమా లభిస్తుందని ఆయన తెలిపారు మన మన్యం ప్రాంతంలో అవగాహన లేకపోవడం వల్ల చాలామంది ఈ బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సమావేశం అనంతరం స్థానిక బ్రాంచ్ మేనేజర్ శ్రీహర్షకు వెలుగు సిసి మంగళకు సాలువ కప్పి సన్మానం చేశారుఈ కార్యక్రమంలో స్థానిక బీసీ పాయింట్ నిర్వాహకులు సంజీవరావు సిబ్బంది భానుకుమార్ కృష్ణమూర్తి వెలుగు సిబ్బంది మంగళ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రోజుకు రూ.600ఇవ్వాలి : సిపిఐ



విశాలాంధ్ర-దేవరాపల్లి: దేవరాపల్లి మండలంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వేమల కన్నబాబు,దేవరాపల్లి మండల సిపిఐ కార్యదర్శి గరికిన రాజు ప్రచార బేరి కార్యక్రమం శనివారం చేపట్టారు.మండలంలో పలు గ్రామాలలో ఉపాధి కూలీలను కలిసి కరపత్రా లను పంపిణీ చేశారు. అనంతరం గరికిన రాజు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ప్రాణాదారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని సైతం మోడీ ప్రభుత్వం కొరతలు విధించి తుంగలో తొక్కుతుందని, కూలీలకు రోజు వారి రూ.600లు వేతనం ఇవ్వాలని 200 రోజులు పనిదినాల్లో కల్పించి టెంట్లు మెడికల్ కిట్లు ఇవ్వాలి ఘటన స్థలంలో కూలి మరణిస్తే రూ.10 లక్షలివ్వాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణలేకపోగా దాడులు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. కేంద్రానికి ఉద్యమాలతో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు.

జనసేన పీఏసీ చైర్మన్ మనోహర్ తో మాటామంతి



విశాలాంధ్ర భీమిలి/ ఆనంద పురం: వేముల జంక్షన్లో శనివారం జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను ఆనంద పురం జనసేన నాయకులు మర్యాదపూర్వ కంగా కలిసి సమండలంలో సమస్యల గురించి ప్రస్తావించారు. పద్మనాభం మండలంలో ప్రమాదవశాత్తు చనిపోయిన జనసేన సైనికుడు కు బీమా పాలసీలో చెక్కు పంపిణీ కార్యక్రమంలో భాగంగా జంక్షన్లో కాసేపు ఆగి నాయకులతో ముచ్చటించారు అనంతరం పద్మనాభం ప్రయాణమయ్యారు ఈ కార్యక్రమంలో భీమిలి ఇన్చార్జ్ సందీప్ పంచకర్ల,శాఖరి శ్రీనుబాబు, దుక్క వెంకటరావు, మజ్జి శ్రీను, తమ్మిన అప్పలరాజు, శివకృష్ణ, మీసాల నాగేశ్వరరావు, బాలు, అప్పలరాజు, రాజు, సురేష్, ఆనందపురం జనసైనికులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు, మంచినీటి సౌకర్యం కల్పించాలి



విశాలాంధ్ర-జికేవీధి: జికేవీధి పంచాయతీ కొత్తగొందిపల్లి గ్రామంనకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఆ గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే సరైన మంచినీటి సౌకర్యం కూడా లేదని జికేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అలాగే కొత్తగొందిపల్లి గ్రామానికి హౌసింగ్‌ను కూడా మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్, జికేవీధి టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజయ్యపేటలో జెట్టి నిర్మించండి



విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో సముద్ర తీర గ్రామాలైన రాజయ్యపేట, గునుపూడి, డిఎల్‌పురం, అమలాపురం, బంగార మ్మపేట, దొండవాక, పెదతీనార్ల గ్రామాల తీర ప్రాంత మత్స్యకారులు చేపల వృత్తి చేసుకొని జీవనం సాగిసున్నారని, ఈ ప్రాంతంలో మత్స్యకారులకు చేపల వేటకు వెళ్ళేందుకు జెట్టి లేక చాలా ఇబ్బందులు పడు తున్నారని జాతీయ మత్స్యకారుల సంఘం నక్కపల్లి అధ్యక్షులు వాసుపల్లి శివ ఒక ప్రకటన తెలిపారు. నక్కపల్లి మండల తీర ప్రాంతంలో 3144 మత్స్యకార కుటుంబాలు మత్స్యకార వృత్తి నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని, 524మంది మత్స్యకారులు బోటు లైసెన్సు పొంది యున్నారని, రాజయ్యపేట తీరప్రాంతంలో మత్స్యకారులు చేపలవెళ్ళే సమయంలో జెట్టి లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే ఈ ప్రాంతంలో జెట్టి నిర్మించాలని అధికారులను కోరారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగదీష్ కు అరుదైన అవకాశం



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: విశాఖపట్నం జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది కాండ్రేగుల జగదీశ్వరరావుకు మరో పదవి లభించింది. ఆయన్ను ఒకటో అదనపు జిల్లా జడ్జి కోర్టు నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టెన్సెస్ (ఎన్డీపీఎస్) కేసుల్ని వాదించేలా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఇంచార్జి లా సెక్రటరీ సత్య ప్రభాకర్ ఈ మేరకు ప్రొసీడింగ్స్ కూడా విడుదల చేశారు. జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఉన్న సెషన్స్ కేసులతో పాటు ఒకటో అదనపు జిల్లా జడ్జి కోర్టులో.. నిషేధించబడిన మాదక ద్రవ్యాలు (డ్రగ్స్, గంజాయి కేసుల్లో ప్రభుత్వం తరపున జగదీష్ వాదించనున్నారు. జగదీష్ సుమారు 25ఏళ్లగా జిల్లా కోర్టులో న్యాయవాదిగా అనేక సివిల్, క్రిమినల్ కేసుల్లో వాదిస్తున్నారు. అంతేకాకుండా 2017-18లో విశాఖపట్నం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, 2007-08లో కోశాధికారిగా ఎన్నికై బార్ అసోసియేషన్ కి సేవలందించారు. జగదీష్ నియామకం పట్ల విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు జి. మహేశ్వర రెడ్డి, శిష్టా వాసు, వైద్యుల రవీంద్ర ప్రసాద్, బెవర సత్యనారాయణ, పి.వి.రెడ్డినాయుడు, కర్రి ఆదిబాబు, ఎల్లపు వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు.

జెఈఈ మెయిన్స్ లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



విశాలాంధ్ర-పాయకరావుపేట రూరల్ : జేఈఈ మెయిన్స్ 2023 నందు శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా లెవెల్ లో ఎస్.సి కేటగిరీలో ఎన్. సూర్య చరణ్ - 61వ ర్యాంకు, జనరల్ విభాగంలో ఎస్.అశోక్ - 5961వ ర్యాంకు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ వివిఎస్ఎస్ భానుమూర్తి తెలిపారు. తమ కళాశాల నందు ఇస్తున్న జేఈఈ మెయిన్స్ కోచింగ్ ద్వారా ఈ సంవత్సరం 17 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించారని ఆయన తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్ వి కే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ తదితరులు అభినందించారు.

పెందుర్తి యువకునికి శుక్ల యజుర్వేదంలో డాక్టరేట్



విశాలాంధ్ర-పెందుర్తి: విశాఖ జిల్లా, పెందుర్తి ప్రాంతానికి చెందిన నిర్మల దరహాస్ శుక్ల యజుర్వేదంలో డాక్టరేట్ సాదించి, తిరుపతిలో ఎస్.వి.వేదిక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రాణి సదాశివమూర్తి, టీటీడీ ఈఓ ధర్మారెడ్డి సమక్షంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పి.హెచ్.డి పట్టాను అందుకున్నారు. 9 ఏళ్ళ వయసులో వేద అధ్యయనంలో భాగంగా తిరుమల కొండపైన ధర్మగిరి వేదపాఠశాలలో చేరి 6 సంవత్సరాలు శుక్ల యాజుర్వేదం నేర్చుకున్నారు. తరువాత శ్రీ వెంకటేశ్వర వేదిక్ వర్సిటీ లో బి.ఏ(శాస్త్రి), ఎం.ఏ.(ఆచార్య), పూర్తి చేసారు. నిరక్త శాస్త్రంలో ప్రథమాధ్యాయంలోని పదాలకు అలాగే కాణ్వశాఖలోని పదాలకు సమన్వయార్థ పరిశీలనలో డాక్టరేట్ సాదించారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో శుక్ల యాజుర్వేదంలో డాక్టరేట్ పట్టా పొందిన మొదటి విద్యార్థిగా నిలిచిన ధరహాస్, కేరళ రాష్ట్రం, పాలక్కాడ్ లో శ్రీంగేరి పీఠం వారి ఆధ్వర్యంలో నడుస్తున్న వేద పాఠశాలలో శుక్ల యజుర్వేద అధ్యాపకులుగా పని చేస్తున్నారు.

కొరుప్రోలులో కలెక్టర్ తనిఖీలు



విశాలాంధ్ర-యస్. రాయవరం :మండలంలో కొరుప్రోలు గ్రామంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తనిఖీలు చేశారు. శనివారం ఉదయం గ్రామంలో కలెక్టర్ పర్యటించి జగనన్న హౌసింగ్ కాలనీ లో ఇళ్ల నిర్మాణం పరిశీలించి పలు సూచనలు చేశారు. సచివాలయం సందర్శించి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది తో మాట్లాడుతూ వైద్య సేవలు పై ఆరా తీశారు. చెరువు అభివృద్ధి పనులు పరిశీలించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ లో నాడు నేడు జరిగిన మరమ్మతులు పై ఆడిట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మిపతి, తహసీల్దార్ శ్యామ్, ఎంపిడిఓ రామచంద్రమూర్తి, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మబ్బులతో కమ్మేసిన ఆకాశం...చిరుజల్లులతో ఉపశమనం

విశాలాంధ్ర-యలమంచిలి : శనివారం విచిత్ర వాతావరణం నెలకొంది. పగలంతా నిప్పుల కుంపటి.. సూర్య భగవానుడి భగభగలు.. 30-35 డిగ్రీల ఉష్ణోగ్రతలు.. మధ్యాహ్నం ఒక్కసారిగా అనూహ్య మార్పు చోటుచేసుకుంది. ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొచ్చాయి. దీనితో పట్టణంతో సహా యలమంచిలి మండలంలో కూడా అక్కడక్కడా వానజల్లులు పడ్డాయి. దీంతో ఉక్కపోతతో తల్లడిల్లుతున్న పట్టణజీవులకు కొంచెం ఉపశమనం లభించింది. పట్టణ వాసులు వర్షపు జల్లులతో పులకరించారు. మండే ఎండల నుంచి కాస్తంత ఉపశమనం కలిగినట్లయింది.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాదెండ్ల మనోహర్



విశాలాంధ్ర-పద్మనాభం: శనివారం పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీలో జనసేన పిఎసి నేత నాదెండ్ల మనోహర్ విచ్చేశారు. కృష్ణాపురం పంచాయతీలో సుమారు 7 నెలల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురై మరణించిన బొడ్డి పైడినాయుడు కుటుంబాన్ని పరామర్శించారు మృతుడు పైడినాయుడు జనసేన సభ్యత్వం తీసుకోవడం వల్ల అతనికి ఐదు లక్షల రూపాయలు బీమా చెక్కును అతని కుటుంబీకులకు అందజేశారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జనసేన అధికారంలో లేకపోయినప్పటికీ ప్రజల మధ్యలో ప్రజా సేవలో ఎప్పుడూ ఉంటుందన్నారు. రూ.5 లక్షలు చెక్కుతో పాటూ స్థానిక జనసేన అభిమానులు కార్యకర్తలు ఆర్థిక రూపేనా ఆ కుటుంబానికి రూ.75 వేలు పైడినాయుడు కుటుంబానికి అందజేశారని గుర్తు చేశారు దేశంలో దేశంలో ఏ పార్టీ ఇటువంటి నిర్ణయం తీసుకోలేదని కార్యక్రమంలో భీమిలి ఇన్చార్జ్ పంచకర్ల సందీప్ నియోజకవర్గంలో ఉన్న జనసేన అభిమానులు కార్యకర్తలు పద్మనాభం మండలం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండి నాగేశ్వరరావు చిత్రపటానికి ఘన నివాళి

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు: మండల పరిధిలోగల సుజన కోట పంచాయతీ కేంద్ర గ్రామానికి చెందిన మండి నాగేశ్వరరావు చిత్రపటానికిపూల వేసి నివాళులర్పించారు, ముంచంగిపుట్టు విశ్రాంత ఉద్యోగుల గౌరవాధ్యక్షులు చిట్టపులి ప్రసాదరావు పాడేరు డివిజనల్ బాడీ విశ్రాంత ఉద్యోగుల ఉపాధ్యక్షులు గంపరాయి మోహన్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండి నాగేశ్వరరావు విశాఖ షిప్ యార్డు రిటైర్ మేనేజర్ ఈనెల 19వ తేదీన అకాల మరణము పొందిన విషయం తెలిసింది,నాగేశ్వరరావు సమాజ సేవ గుణం,పలువురుని సహాయం చేసే మంచి వ్యక్తిగా,మంచికి మారుపేరుగాఉంటూ అందరితో కలిసి మెలిసి ఉండేవారని అలాంటి వ్యక్తి అకాల మరణం పొందడం చాలా బాధాకరమన్నారు,విశ్రాంత ఉద్యోగుల సంఘం తరపున కుటుంబ సభ్యులను ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పునట్లు వారు తెలిపారు,ఈ కార్యక్రమంలోవిశ్రాంత ఉద్యోగుల కార్యదర్శి సమరెడ్డి మోదకొండ, ఉపాధ్యక్షుడు మోస్య,తిరుపతిరావు,కార్యవర్గ సభ్యులు,సమరెడ్డి గున్నమ్మలతో పాటు గ్రామ పెద్దలు సమరెడ్డి జగన్నాథం మండి.త్రినాధనదరావు మండి.సోమేస్ తదితరులు పాల్గొన్నారు.

తర్లువాడలో చిరుధాన్యాల పై అవగాహన



విశాలాంధ్ర-ఆనందపురం: అనందపురం మండలం తర్లువాడ గ్రామ పంచా యతీలో సామజిక భవనం యస్ సీ కాలనీ లో పరిధిలో శనివారం "చిరు ధాన్యాల అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యసాయ అధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ ప్రస్తుత 2023 సంవత్సరంను అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా ప్రకటించారు. చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించే దిశగా రైతులకి అవగాహనా సదస్సు ఏర్పాటు జరిగిందని చిరు ధాన్యాలు తక్కువ నీటితో తక్కువ పెట్టుబడి ఖర్చుతో వర్షాధార పంటలను ఎక్కువ విస్తీర్ణంలో పండించినట్లు కొనుగోలు కేంద్రాలు ద్వారా మద్దతు ధరకు ప్రభుత్వం స్వీకరించి అంగన్వాడీ కేంద్రాలు, చిరు ధాన్యాలలో పిండి పదార్థాలు తక్కువ ఉంది సూక్ష్మ పోష కాలు, కాల్షియం ఎక్కువ ఉండటం వల్ల మన ఆరోగ్యానికి చిరు ధాన్యాల ఆహారం చా లా మంచిదని తెలిపారు. ఈ సదస్సు లో వివిధ రకాల చిరు ధాన్యాల ప్రదర్శించటం జరిగింది. వీటి సాగును ప్రోత్సహించుటకు చిరు ధాన్యాల విత్తనాలను చిరుసంచుల రూపంలో పంపిణీ చేసారు. చిరు ధాన్యాల మిలింగ్ కోసం అదునాతన పరికరాలను అందుబాటులో తేవడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలియపరిచారు. కార్యక్రమంలో ఏపీఎంఐపీ అసిస్టెంట్ పీడీ రహీం తుంపర్ల సాధ్యం, బిందు సాధ్యం పై అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో ఏపీ సీఎన్ ఎఫ్ డీపీడీ మోహన్ రావ్ ప్రకృతి వ్యవసాయంపై ప్రచురించిన కరపత్రాలను పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. అప్పలస్వామి, ఉద్యయనశాఖ అధికారి మన్నదరావు ,జిల్లా శిక్షణ అధికారి సిహెచ్ సుబ్రమణ్యం, డిప్యూటీ పీడీ మోహన్ రావ్ తదితర్లు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు 81 మంది హాజరు

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మండలంలోని స్థానిక ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల నందు శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ విశ్వవిద్యాలయం ప్రవేశ పరీక్షకు 144 మంది దరఖాస్తు చేసుకోగా 81 మంది పరీక్షకు హాజర య్యారని మిగతావారు గైర్హాజర్ అయి నట్లు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ డా. జి కిషోర్‌బాబు ప్రకటనలో తెలిపారు.

మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

టీఎన్‌టీయూసీ ప్లకార్డుల ప్రదర్శన



విశాలాంధ్ర-మల్కాపురం : హిందూస్థాన్ షిప్‌యార్డ్ టిఎన్‌టియూసి ఆధ్వర్యంలో పరిశ్రమ ముఖ ద్వారం వద్ద ప్లకార్డు ప్రదర్శన శనివారం జరిగింది. మే 1న జరిగే రాష్ట్ర టి ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో జరిగే మే డే ఉత్సవాలు గాజువాక లంక గ్రౌండ్ లో జరగనున్న కారణంగా షిప్‌యార్డ్ యావత్ కార్మికులు పాల్గొనేలా షిప్ యార్డ్ టి ఎన్ టి యూ సి అధ్యక్షులు రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక యూనియన్ నాయకులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అన్ని జంక్షన్ లలో చలివేంద్రాలు ఏర్పాటుచేయాలి : ఏఐటీయూసీ



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: విశాఖ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కోట సత్తిబాబు అధ్యక్షతన జీవీఎంసీ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద జరిగింది. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ హాజరైన అయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల మంది భవన నిర్మాణ సంక్షేమం కార్మికుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని, కరోనా కారణంగా ఇసుక కొరత కారణంగా, ఉపాధి లేక ఆర్థిక భారంతో కార్మి కుల ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులతో లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వేసవికాలంలో కార్మికుల దాహార్తిని తీర్చేందుకు నిర్మాణ ప్రదేశాల్లో కార్మికులు ఉండే సెంటర్లలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారిని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం పూర్తిగా నిలిపివేశార అన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలని లేకుంటే 2024లో భవన నిర్మాణ కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని

అమరావతి జేఏసీ అనకాపల్లి శాఖ ఆధ్వర్యంలో నిరసన



విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: అమరావతి జేఏసీ రాష్ట్ర పిలుపు మేరకు అనకాపల్లి శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో జెఏసి చైర్మన్ ఎస్ఎస్‌విఎస్ నాయుడు, కెజిబివి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు దేవి, ఏపీ జేఏసీ అమరావతీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి డి.లోవ రాజు, ఏఐటీయూసీ రాష్ట్రసమితి సభ్యులు కోన లక్ష్మణ మాట్లాడుతూ.ప్రొఫెషన్ ఫీడ్ టూ ఇయర్స్ 9 మంత్స్ వరకు ప్రొఫెషన్ డిక్లేర్ చేయ కుండా ఉండటంవల్ల ఆ9 మాసల ఎరియర్స్ ఇప్పిం చాలని, ఆ 9 నెలల నుండి రెగ్యులర్ ఎంప్లాయ్‌గా పరిగణించ వలసిందిగా డేట్ ఆఫ్ జాయినింగ్ నుండి సర్వీస్‌ను లెక్కలోకి తీసుకొని ప్రమోషన్స్ లిస్ట్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రెగ్యులర్ ఉద్యోగులు మాదిరిగానే సెలవులను ప్రకటించినప్పటికీ కిందస్థాయిలో ఇంప్లిమెంటేషన్ జరగలేదని కావున వాటిని సక్రమంగా అమలు చేసేలా చూడాలని సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్స్ మీద అన్ని రకాల పనిఒత్తిడి పెట్టి టార్గెట్లు నిర్ణయించడంవల్ల మానసికంగా ఒత్తిడి తీసుకొస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంస్థ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎల్ దిలీప్ కుమార్, సంస్థఉపాధ్యక్షులు పి. వరప్రసాద్ పాల్గొన్నారు.

166 కిలోల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర -పాడేరు :స్థానిక మండలంలోని గుత్తులు పుట్టు (జంక్షన్) వద్ద ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు నిర్వహించారు. అటుగా అనుమా నస్పదంగా వస్తున్న ఒక కార్ నిలుపుచేసి వాహనాన్ని తనిఖీ చేయగా ఆ వాహనం లో 166 కేజీల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో పాటు ఒక ఇద్దరు నిందితులను (వంతాల కోటేశ్వరరావు, కోరా రాంబాబు ఒక కారుని స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

విశాలాంధ్ర

➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

దివంగత మహానేత వైస్సార్ విగ్రహ ఆవిష్కరణ

పాల్గొన్న టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ , విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లా వైస్సార్సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు.దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సారధ్యంలో 30వార్డు తాడి వీధి కమ్యూనిటీ హాల్ వద్ద 30వార్డ్ కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, పెంటపల్లి సత్యనారాయణ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ శ్రీమతి గోలగాని హరివెంకట కుమారి, విశాఖ సిటీ వైస్సార్సీపీ ప్రెసిడెంట్ పంచకర్ల రమేష్ బాబు, సౌత్ పరిశీలకులు వీసం రామకృష్ణ, స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, స్టేట్ ఫిషరీస్ చైర్మన్ కోలా గురువులు, స్టేట్ రెల్లి క్యాస్ట్ చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు, స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్, స్టేట్ అధికార ప్రతినిధి శ్రీ కొండా రాజీవ్ గాంధీ, ద్రోణంరాజు శ్రీవాత్సవ, కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ శ్రీమతి కొల్లి సింహాచలం, జీవీఎంసీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, జేసీస్ ఇంచార్జిలు, స్టేట్ & జిల్లా సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్స్, గృహశారధులు, వైస్సార్ అభిమానులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు రామలింగం పడాల్ మృతి

విశాలాంధ్ర-చింతపల్లి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బేరా రామలింగం పడాల్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. గడచిన కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ తీవ్ర అవస్థతకు గురైన ఆయన ఇంటికే పరిమితం అయ్యారు. పరిస్థితి విషమించి శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలపారు. స్వగ్రామమైన ఎర్రబొమ్మలలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించబడునని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధువులు, శ్రేయోభిలాషులు హాజరుకావాలని రామలింగం పడాల్ సోదరుడు బేరా సత్యనారాయణ, కుటుంబ సభ్యులు కోరారు. ఈ విషయం తెలుసుకున్న ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి రామలింగం పడాల్ మృతి బాధాకరమని, ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలన్నారు. ఆదివారం జరిగే పడాల్ అంత్యక్రియలకు హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు.

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గా కాండ్రేగుల చందు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ గా కాండ్రేగుల చందు నియమితులయ్యారు. శనివారం అనకాపల్లి లో పెంటకోట కన్వెన్షన్ లో జరిగిన హలో బీసీ చలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చందు ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాండ్రేగుల చందు మాట్లాడుతూ. తన పై నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బోను దుర్గా నరేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.నా పై ఉంచిన నమ్మకాలను వొమ్ము కానీయకుండా గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి కార్యక్రమాలకు బీసీల హక్కుల సాధన కు జరిగే పోరాటాలకు మరింత కృషి చేస్తానని చందు తెలిపారు. కాగా చందు కి రాష్ట్ర పదవి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



విశాలాంధ్ర-పాయకరావుపేట : వాతావరణంలో పెరుగుతున్న ఉష్ణోగ్రత లను దృష్టిలో ఉంచుకొని జిల్లా పంచా యతీ అధికారి ఆదేశాలమేరకు చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి జె.చంద్రశేఖర్ తెలిపారు. ప్రారంభం రోజున మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గారా ప్రసాద్, జగతా శ్రీను, వార్డు సభ్యులు ధనశెట్టి మహేష్, పిరాది రాజు, తాటిపాక లోవరాజు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉడాన్ పై రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఐకానిక్ 'క్యాంపా'

విశాలాంధ్ర-విశాఖ సిటీ: రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ ఈరోజు పాన్-ఇండియా డిస్ట్రిబ్యూషన్ భాగస్వామ్యాన్ని ప్రకటించింది, ఇది దిగ్గజ పానీయాల బ్రాండ్, 'క్యాంపా' శ్రేణిని, ఉడాన్‌లో, రిటైలర్లు చిన్న కిరానా స్టోర్‌ల కోసం భారతదేశంలోని అతిపెద్ద ఈ బీ2బీ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తెచ్చింది. ప్రారంభంలో, ఆర్ సి పి ఎల్ యొక్క క్యాంపా పానీయాల శ్రేణి 50,000 కంటే ఎక్కువ రిటైలర్లు/కిరానా స్టోర్‌లకు అందుబాటులో ఉంటుంది. ఈ పంపిణీ కవరేజ్ వచ్చే రెండు నెలల్లో 1 లక్షకు పైగా రిటైలర్లు/కిరానా స్టోర్‌లకు క్రమంగా విస్తరిస్తుంది. ఉడాన్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రారంభించబడిన మూడు కొత్త కాంపా రుచులు - కోలా, ఆరెంజ్ మరియు క్లియర్ లైమ్ - వివిధ వినియోగ శ్రేణులు మరియు ధరల క్రింద అందుబాటులో ఉంటాయి, వీటిలో తక్షణ వినియోగం కోసం 200 ఎం.ఎల్ ప్యాక్, 500 ఎం.ఎల్ ఆన్ ది గో షేరింగ్ ప్యాక్‌లు మరియు గృహ వినియోగం కోసం 2,000 ఎంఎల్ ఫ్యామిలీ ప్యాక్‌లు అందుబాటులో ఉంటాయి.

ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర - చింతపల్లి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తెదేపా బలపర్చిన వేపాడ చిరంజీవి రావు విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలియవరచాలన్న పాడేరు మాజీ శాసనసభ్యురాలు, ఆ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మండలంలోని వంగసార, పెదబరడ ,లంబసింగి ,తాజంగి పాఠశాలల్లోని ఉపాధ్యాయులను పార్టీ శ్రేణులు శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లక్ష్మణ్, శ్రీధర్, చిన కాసిం వల్లి, కేకే నాయుడు, మంగు, జోగిరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యారియర్ గైడెన్స్ పై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో- అనకాపల్లి: యువజన సర్వీసుల శాఖ ఆధ్వ ర్యంలో మార్టూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో క్యారియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్విస్ మేనేజర్ నూకరాజు మాట్లాడుతూ. వ్యక్తిత్వ వికాసం ఏ రకంగా అభివృద్ధి చేసుకోవచ్చో తెలియజేశారు. ఒక లక్ష్యాన్ని లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి సంబం ధించిన గ్రంథాల ద్వారా పరిజ్ఞానాన్ని వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆపై నిర్దేశించుకున్న లక్ష్యాన్ని బట్టి ఉద్యోగ సాధన చేయవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థు లకు బుక్లెట్స్ పంపిణీ చేశారు. హెచ్ఎం మాట్లాడుతూ. క్యారియర్ మార్గదర్శకాలపై అవగా హన కలిగించుకున్నట్లయితే వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

పరీక్షకు 280 మంది హాజరు

విశాలాంధ్ర - చింత పల్లి: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలలో 280 మంది విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. మాస్ కాపీయింగ్ తావు లేకుండా పర్యవేక్షకుడు ఎన్ గణపతి, సిట్టింగ్ స్క్వాడ్ పనసల బాల వీర వెంకట వరప్రసాద్, ఎస్సై అరుణ్ కిరణ్ లు స్థానిక ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ గోపినాథ్ తో కలిసి పరీక్షల తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 136 మంది, జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన నవోదయ పరీక్షకు 144 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారన్నారు. విద్యార్థులు ఇటువంటి పోటీ పరీక్షల్లో పాల్గొని, ఉత్తీర్ణత పొంది భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విద్యార్థులు చిన్న వయసు నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు ఊలం వీరభద్రం పడాల్, ఉపాధ్యాయులు, మహిళా సంరక్షకులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం-ప్రో.డాక్టర్ రాజేశ్వరి

విశాలాంధ్ర-రాంబిల్లి :మండలం పంచదార్ల గ్రామంలో శనివారం నాడు పోషకాహారం-ప్రాధాన్యత,ఆవశ్యకత అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీ న్యూట్రీషన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమ్. రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఆహార పదార్థాలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. అనంతరం యూనివర్సిటీ విద్యార్థులు నాటికలు,పాటలు, నృత్యాల ద్వారా పోషకాహార విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ ప్రోజెక్ట్ మ్యానేజర్ సాయిచరణ్, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సక్సెస్

పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-చింతపల్లి: వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి రూపొందించి ఈనెల 7 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం విజయవంతం అయిందని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతం అయిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేని ఎన్నో సంక్షేమ కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లోని వైకాపా ప్రభుత్వం అన్నారు. అధికారం చేపట్టిన నాలుగేళ్ల కాలవ్యవధిలో రెండేళ్లపాటు కరోనా సంక్షోభంతో దేశం యావత్తు లాక్ డౌన్ లో ఉన్న సమయంలోను ప్రజలకు ఎక్కడ, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమాన్ని అందిస్తూ ప్రజా రంజక పరిపాలన అందించడమే గాక, గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాలను రూపొందించి ప్రజలకు అందుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి నేరుగా లబ్ధిదారులను అడిగి తెలుసుకోవడంతో పాటు గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులకు వివరించి పరిష్కార దిశగా కృషి చేయడం వైకాపా ప్రభుత్వంలోనే జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల యొక్క మద్దతు ఏ విధంగా ఉందని పీపుల్స్ పల్స్ సర్వే ద్వారా అధికార పార్టీయే స్వయంగా ప్రజాభిప్రాయ సేకరణ సర్వే చేసుకోవడం దేశంలోనే ప్రథమమని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. పాడేరు నియోజకవర్గ పరిధిలో 97 సచివాలయాలకు గాను 291 మంది కన్వీనర్లు, 1500 పైగా వాలంటీర్లు, 3302 మంది గృహ సారధులు ఉన్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో 93,662 గడపలు ఉండగా 76,196 గడపలు తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలనే అభిప్రాయం అందరిలో ఉందన్నారు. కుల మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నేరుగా అందించిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. నియోజకవర్గ పరిధిలో 97 సచివాలయాలు, 109 పంచాయతీలకు గాను, ఇప్పటివరకు 58 సచివాలయాల పరిధిలో 67 పంచాయతీల లో 1722 గ్రామాలకు గాను 724 గ్రామాలలో పర్యటించడం జరిగిందన్నారు. గెలిచిన నాటి నుంచి ప్రజలతోనే, ప్రజల మధ్యనే, ప్రజాప్రతినిధులు ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ప్రవేశపెట్టిన ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ప్రజాప్రతినిధులుగా తమ ప్రజల మధ్య ఉండి సమస్యలు పరిష్కరించుకోవడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులుగా మా దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు మన్య ప్రాంతంలోని సమస్యలను స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వివరించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే దూర దృష్టితో ఆలోచించిన జగనన్న రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలకు 20 లక్షల రూపాయల చొప్పున ఇస్తున్నప్పటికీ, అరకు, పాడేరు నియోజకవర్గాల పరిధిలోని సచివాలయాలకు మాత్రం మినహాయింపు ఇచ్చి 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం శుభపరిణామం అన్నారు. ఈ నిధులతో మన్య ప్రాంతంలో సీసీ రహదారులు, మురుగు కాలువల సమస్య పరిష్కారం, జలజీవన్ మిషన్ వంటి త్రాగునీటి సమస్యలు పరిష్కారానికి వినియోగించడం జరుగుతుందన్నారు. ఇదే జోష్ తో వైకాపా బలోపేతానికి అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు మరింత చెరువు చేసేందుకు పార్టీ శ్రేణులంతా మరింత ఉత్సాహంతో పనిచేసి 2024 సార్వత్రిక ఎన్నికలలో 2019 ఎన్నికలలో విజయం సాధించిన 151 స్థానాలకు మించి అధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జీకే వీధి ఎంపీపీలు, జడ్పీటీసీలు, కె అనూష దేవి, బి. కుమారి, పి. బాలయ్య, కె. శివకుమారి, ట్రై కార్ డైరెక్టర్ సుమర్ల సత్యవతి, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో అనధికార నిర్మాణాలు కూల్చివేత

పోస్టర్లు, బ్యానర్లు తొలగింపు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : జోన్ 3 పరిధి లో టౌన్ ప్లానింగ్ విభాగం నక్కవాని పాలెం 24వ వార్డులో అనధికారికంగా నిర్మించిన 3వ అంతస్తులో గోడలను తొలగించడం జరిగిందని, 23వ వార్డులలో కూడా అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగిందని టీపీఎస్ తేజ తెలిపారు. పలు వార్డుల్లో 14, 15, 23, 24, 25 అనధికారి కంగా గోడలకు పోస్టర్స్ అంటించినవి తొలగించడం జరిగిందని, ఇలా పోస్టర్లు అతి కించి ఈ సుందరమైన నగరాన్ని పాడుచేసే ప్రతి ఒక్కరికి కమీషనర్ తరుపున తెలియజేస్తున్నామని, ఇకపై ఈ రోజు నుండి ఎవరు ఇలా చేసిన వారిపై తక్షణ అపరధ రుసుం వసులుచేస్తూ, ఆ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలియజేశారు.

బాల్యం నుంచి నైతిక విలువలు పెంపొందించాలి

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92 వార్డు, పద్మనాభ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా నందవరపు సోములు విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాల ఏర్పాటుకు, విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి గత మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలను అందిస్తున్న నందవరపు సోములు ను పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు, సంఘ సభ్యులు, మహిళా మండలి నాయకులు, విద్యా కమిటీ సభ్యులు ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం నందవరపు సోములు ప్రసంగిస్తూ" విద్యార్థులకు బాల్యం నుంచి విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించేలా విద్యా విధానం ఉండాలని, అలాగే ప్రతి విద్యార్థికి జాతీయతా భావాన్ని పెంపొందించేలా వారికి స్వాతంత్ర సమరయోధులకు చరిత్రలను తెలియజేయాలని" అన్నారు.అనంతరం వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు .విద్యార్థులందరికీ స్వీట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పేరెంట్స్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పాడేరు లో చలివేంద్రం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పాడేరు :వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన నాట్లు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.శనివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా చలివేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ప్రజలు దాహార్తిని తీర్చడానికి ఎంతో దొహధపడుతుందని ఆమె తెలిపారు. వేసవి పూర్తయేంత వరకు చలి వేంద్రం కొనసాగుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,ఏ ఎం సి ఛైర్మన్ కూతంగి సూరిబాబు,డి ఏ ఏ సి ఛైర్మన్ మినుములు సరస్వతి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, జిల్లా పంచాయితీ రాజ్ విభాగ వైసీపీ అధ్యక్షులు గబ్బాడ చిట్టిబాబు, ఎక్స్ ఎంపీపీ సీదరి మంగ్గన్న దొర,ఏ ఎం సి సభ్యులు లకే సత్యవతి, స్థానిక.సర్పంచ్ కుర్రబోయిన సన్నిబాబు ఎంపీటీసీ సల్ల చిట్టెమ్మ, ఫాస్టర్ మోద బాబురావు,సర్పంచ్ వంతాల సీతమ్మ,నింగమూర్తి డి ఏ ఏ సి సభ్యులు మినుముల కన్నా పాత్రుడు, కన్వీనర్లు నాగేంద్ర, నరేష్ సోషల్ మీడియా అల్లాడ నగేష్ పత్రిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం విశాఖ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్, టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తేది 3-5-2023న విశాఖ జిల్లా పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, భీమిలి శాసన సభ్యులు అవంతి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున లతో కలిసి శనివారం ఉదయం పరిశీలించారు. ముందుగా ఋషికొండ వద్ద ఐటి హిల్స్, హిల్ నెంబర్ 4 ప్రధాన కార్యక్రమ స్థలం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్ల పై అధికారులు చేపడుతున్న పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో క్రుషి చేస్తోందని అన్నారు. వచ్చే నెల 3వ తేది న రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ పర్యటన లో భాగంగా ఋషికొండ వద్ద ఐటి హిల్స్, హిల్ నెంబర్ 4 లో వైజాగ్ టెక్ పార్క్ కు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. రూ.14,634 కోట్ల తో 130 ఎకరాల విస్తీర్ణంలో 200 మెగా వాట్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. రాబోయే 5 నుండి 7 సంవత్సరాలలో పూర్తి స్థాయిలో ఈ సంస్థ నెలకొల్పి, ఇందులో 24,990 మంది కి ప్రత్యక్షం గాను, మరో 10,610 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా.సియం. త్రివిక్రమ్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సి యం. సాయి కాంత్ వర్మ, డిసిపి లు, రెవెన్యూ అధికారులు, జివిఎమ్ సి జోనల్ కమిషనర్ లు, సిబ్బంది, వి యమ్ ఆర్ డి ఏ అధికారులు పాల్గొన్నారు.

కిడ్నీ భాడితుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర -మధురవాడ : జీ వి ఎం సి 7వ వార్డు బాంబే కాలని లో పేదరికం తో ప్రతుకుతున్న అమాయక, అసహా యతలను అదునుగా చేసుకొని కిడ్నీ మాఫియా రెచ్చి పోతున్నారనీ సీపీఎం మధురవాడ జోన్ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. కిడ్నీ బాధితుడిని,అతని కుటుంబాన్ని సీపీఎం జోన్ కమిటీ సభ్యులు శనివారం బాధితుని గృహం వద్ద పరామర్శించారు. ఈ సందర్భంగా సి పి ఎం నాయకులు మాట్లాడుతూ భాడితుడు వినయ్ కుమార్ ను బెదిరించి మరీ కిడ్నీ తొలగించారని, ఇంత భరితెగించి పేదలు, నిస్సహాయుల పై కిడ్నీ మాఫియా రెచ్చి పోతున్నారనీ ,ఇంకా ఇటువంటి సంగాటనల్లో ఎంత మంది భాద్యులిన్నారో తెలియాల్సి ఉందని అన్నారు.ఈ కిడ్నీ మాఫియా ముఠా పై ప్రభుత్వం వెంటనే స్పందించి, పోలీసులు, జిల్లా ఆరోగ్య శాఖ,రెవెన్యూ శాఖల ద్వారా కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. భాదితుని పై వృద్ధాప్యం లో వున్న తల్లి,తండ్రులు ఆధారపడి వున్నారని, వారిని ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదు కావాలని కోరారు.భాదితుడు ప్రస్తుతం తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నాడని,మెరుగైన వైద్యం చేయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కిడ్నీ మాఫియా ముఠా ఆటలు కట్టించాలని కోరారు,పరామర్శించిన వారిలో జోన్ కార్యదర్శి డీ అప్పలరాజు,నాయకులు పి రాజు కుమార్,డి కొండమ్మ, బి భారతి,కే సుజాత తదితరులు వున్నారు.

నిర్వాసితుల ఇండ్ల సర్వే పరిశీలించిన ఎంపీపీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండలంలోని రామవరం పంచాయతీలో అడవి వెంకన్నగూడెం రామవరం గ్రామాలలో చేస్తున్న పోలవరం నిర్వాసితుల ఇండ్ల సర్వేశని వారం ఎంపీపీ కారం లక్ష్మి సిపిఎం బృందం సర్వే చేస్తున్న అధికారులను సర్వే చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో సర్వే చేసే విధానం అసలు బాగాలేదని ఆ విషయాన్ని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లామని అయినా ఇప్పటికి కూడా అధికారుల తీరు మారలేదని దుయ్యబట్టారు సర్వే చేసేటప్పుడు ఓపికతో ఇంటి యజమానిని దృష్టిలోకి తీసుకొని ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకుని నిర్వాసితుడికి పూర్తి న్యాయం చేయాలని ఎన్నో సంవత్సరాలుగా జీవిస్తున్న తన సొంత గ్రామాన్ని వ్యవసాయాన్ని అన్నిటిని రాష్ట్రం కోసం త్యాగం చేస్తున్న విషయాన్ని అధికారులు గమనించాలని నిర్వాసితుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉండకూడదని వారన్నారు. అంతేకాకుండా ఇంటి కొలతలు తీసుకునేటప్పుడు పొడవు వెడల్పులు మాత్రమే చూస్తున్నారు ఇంటి చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడలను ఇంటి ఆరుబయట చేసిన సిమెంట్ వాకిలిని కూడా చూడటం లేదనీ విమర్శించారు ఒకవేళ ఇంటి యజమానులు అభ్యంతరం పెట్టిన పట్టించుకునే ఓపిక కూడా సర్వేచేసే అధికారులకు లేదని విమర్శించారు. సర్వే చేసేటప్పుడు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం. సత్యనారాయణ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు నాయకులు కుంజ నాగిరెడ్డి సుధీర్ తదితరులు పాల్గొన్నారు

30 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-సీలేరు: సీలేరు ఎస్సై జె.రామకృష్ణకు ముందుగా వచ్చిన సమాచారం మేరకు సీలేరు ఐటిఐ జంక్షన్ వద్ద తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు వద్ద నుండి 30 కేజీల గంజాయి స్వాదీనం చేసుకున్నారు. వారి వద్ద నుంచి 1500 నగదు, సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనం స్వాదీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

జి మాడుగులలో ఎమ్మెల్యే చలివేంద్రం ఏర్పాటు



విశాలాంధ్ర- జి.మాడుగుల: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ప్రజలు దాహార్తిని తీర్చడానికి ఎంతో దొహధపడుతుందని ఆమె తెలిపారు ఈ సందర్భంగా వేసవి పూర్తయేంత వరకు చలి వేంద్రం కొనసాగుతుందని ఆమె తెలిపారు. లిఈ సందర్భంగాలిస్థానిక సర్పంచ్ కిముడు రాంబాబు వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ స్థానిక ఎంపీటీసీ మత్యారాస విజయకుమారి మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్పర్సన్ మత్యారాస గాయిత్రి లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర మండల కన్వీనర్ లంకెలా కళ్యాణ్ %గ్రాంఫీ% రాష్ట్ర కార్యదర్శి మత్యారాస మత్యరాజు పెద్దలోచలి సర్పంచ్ బోడిగి మచ్చంనాయుడు సింగర్భ ఎంపీటీసీ పాంగి చిట్టిబాబు సీనియర్ నాయకులు అడపా బాబురావు కురిడే వలసయ్య వండ్లబు సూర్యప్రకాష్ నాయుడు వంజరి శ్రీనివాస్ నాయుడు వంతల కృష్ణారావు గడుగు రామన్న దొర బోనంగి బాలయ్యపాడల్ సోషల్ మీడియా కన్వీనర్ సాగేని లక్ష్మణపడల్ వార్డు మెంబర్ మంజేలి మనికుమారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర-పెందుర్తి: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పి. తారకేశ్వరరావు మాట్లాడుతూ 5 వ తరగతి పూర్తిచేసుకుని 6 వ తరగతి లోకి ప్రవేశిస్తున్న సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయెషన్ డే నిర్వహించామన్నారు. గ్రాడ్యుయేషన్ దుస్తులను ధరింపజేసి విద్యార్థులకు పట్టాలు అందజేశారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించాలో ఈ దశలోనే ఎంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆయన తెలిపారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ఉత్తరాంధ్ర పాఠశాలల ఏ.జి.ఎం.ఎం.వి సురేష్, పాఠశాలల రీజినల్ ఇంచార్జ్ మహమ్మద్ ఆలీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రైమరీ జోనల్ ఇన్చార్జ్ శైలజ, ప్రైమరీ ఇంచార్జ్ ఎస్ రాజ్యలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ టి శోభ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా పివివి ప్రసాద్ రావు పట్నాయక్

విశాలాంధ్ర -ఆనందపురం: ఆనందపురం మండలంలో వెల్లంకి గ్రామ పంచాయతీకి చెందిన పి వి వి ప్రసాదరావు పట్నాయక్ కు బిజెపి విశాఖ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీందర్ రెడ్డి చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని విశాఖ జిల్లా బిజేపి జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా మేడపాటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆనందపురం మండల అధ్యక్షు లుగా,విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా,ప్రస్తుతం కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ గా బిజేపి పార్టీకి సేవలు అందిస్తున్నారు అని, ఆయన సేవలు గుర్తించి,కిసాన్ మోర్చ విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది అని అన్నారు.ఈ సందర్భంగా పి.వి.వి.ప్రసాద రావు పట్నాయక్ మాట్లాడుతూ,బిజేపి పార్టీ లో సేవలందించినందుకు,ఈ అవకాశం కల్పించినందుకు,విశాఖ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డి కి కిసాన్ మోర్చా,రాష్ట్ర అధ్యక్షులు,వంగల శశిభూషణ్ రెడ్డి గారికి, కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్,పాకల పాటి రవి రాజు కి,హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖ జిల్లాలో కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో జిల్లా కమిటీలు వేసి,భారతీయ జనతా పార్టీ బలోపేతంనికి మరింత కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా మాజీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు,కలిదండి వసంత వర్మ, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎస్.దానిన్,విశాఖ జిల్లా ఐ.టీ.కన్వీనర్,కొనారి ప్రసాద్,యువ నాయకులు పి.సాయి రమేశ్, తదితరులు పాల్గొన్నారు. ..

కెరటాల ఉధృతికి బాలుడు మృతి



విశాలాంధ్ర-మధురవాడ : ఐటి హిల్స్ ఎదురుగా బీచ్ లో మధురవాడ టైలర్స్ కాలనీ కి చెందిన రామపాత్రుని చరణ్(15) కెరటాలకు మృతి శనివారం కుటుంబ సభ్యులతో పాటు ఆ కోలనీ వాసులను శోక సాగరం లో ముంచింది. ఇటీవలే పదవ తరగతి పరీక్షలు వ్రాసిన చరణ్ ఆరుగురు స్నేహితులతో కలిసి బీచ్‌కు వెళ్లి సాగర కెరటాకు చిక్కినట్లు సమాచారం. సంఘటనా స్థలానికి పీ.ఎం.పాలెం పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

అందుబాటులోకి చోడవరంలో రిలయన్స్ ట్రెండ్స్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ప్రముఖ ఉపకరణాల స్పెషాలిటీ గొలుసు రిలయన్స్ రిటైల్, ట్రెండ్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లాలోని చోడవరం పట్టణంలో తన కొత్త స్టోర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. చోడవరంలోని ట్రెండ్స్ స్టోర్ ఆధునిక రూపాన్ని వాతావరణాన్ని కలిగి ఉందన్నారు. ఇది ఈ ప్రాంతంలోని వినియోగదారులకు సంబంధించిన అద్భుతమైన నాణ్యత ఫ్యాషన్ వస్తువులను తక్కువ ధరలకు అందిస్తుందన్నారు. మహిళల దుస్తులు, పురుషుల దుస్తులు, కిడ్స్ వేర్ & ఫ్యాషన్ ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. చోడవరం పట్టణంలో మొదటి ట్రెండ్స్ స్టోర్ గా దీన్ని 5567 చదరపు అడుగులు విస్తీర్ణంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభ ఆఫర్ గా రూ.3999కి షాపింగ్ చేస్తే రూ.249తో బహుమతి పొందవచ్చని, కస్టమర్లు రూ.3999 కొనుగోలుపై రూ.2000 విలువైన కూపన్‌ను పూర్తిగా ఉచితంగా పొందుతారని చెప్పారు.

ఉపాధ్యాయులకు టీడీపీ నేతల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కొయ్యూరు: ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజార్టీ అందించిన ఉపాధ్యాయులకు తెదేపా నేతల కృతజ్ఞతలు తెలుపుతూ స్వీట్లు అందచేశారు. ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు తెదేపా నేతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాలతో శనివారం శరభన్నపాలెం పాఠశాలకు వెళ్లిన తెదేపా మండల కార్యదర్శి వనికిరి ప్రసాద్, నడింపాలెం సర్పంచ్ రాము శరభన్నపాలెం మాజీ సర్పంచ్ నారాయణమూర్తి పార్టీ మండల మహిళా కార్యదర్శి రమాదేవి దేవుడు తదితరులు శరభన్నపాలెం హెచ్ఎం ఉపాధ్యాయులను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అరుణ్‌పూర్ ఘటన ఆకస్మిక చర్య

మావోయిస్ట్ పార్టీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో సమత

విశాలాంధ్ర-చింతూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫాసిస్ట్ దాడులకు ప్రతిస్పందనగా అరన్‌పూర్ ఆకస్మిక చర్య, దీనిని నిర్వహించినందుకు పిఎల్‌జిఎ, ప్రజలకు విప్లవాత్మక అభినందనలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.దానిలో సారాంశం వివరించారు. 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు దంతెవాడ జిల్లా అరన్‌పూర్ సమీపంలో మా పిఎల్‌జిఎ నిర్వహించిన అంబు ఆపరేషన్‌లో 11 మంది డిఆర్‌జి జవాన్లు మరణించారు. హాని కలిగించడానికి వచ్చారు. సచింగ్ పేరుతో గ్రామాల్లో దాడులు చేస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడ్డారు. దీనికి ముందు, ఏప్రిల్ 12 న, గొండెరాస్ పంచాయతీ ప్రజలపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారు, పారిపోతున్న గ్రామస్తులపై కాల్పులు జరపడం చూసి 17 మంది పిల్లలు మరియు వృద్ధులను నిర్దాక్షిణ్యంగా కొట్టారు. ప్రజలపై ఇలాగే దాడులు చేయడం పోలీసుల నిర్వాకం రోజుకో చర్యగా మారింది. గత ఏడాది అక్టోబర్‌లో, కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లోని సూరజ్‌ఖండ్‌లో 'చింతన్ శివిర్' నిర్వహించారు. ఇందులో మావోయిస్టు ఉద్యమాన్ని అతి త్వరగా నిర్మూలించాలని నిర్ణయించారు. ఈ దుర్మార్గపు ప్రణాళికను అమలుచేయడానికి, నవంబర్‌లో ఐ బి (ఇంటెలిజెన్స్ బ్యూరో) ఉన్నత స్థాయి అధికారులతో సమావేశం జరిగింది. మా పార్టీకి హాని కలిగించేందుకు వైమానిక దాడులు తీవ్రమయ్యాయి, జనవరి 11న జరిగిన దాడిలో మా పీఎల్‌జీఏ కామ్రేడ్ ఉగీ వీరమరణం పొందారు. విదేశీ ఆక్రమణల నుండి రక్షించడానికి, సరిహద్దులో నివసిస్తున్న సైన్యం దానితో పాటు వివిధ రకాల కమాండోలను, ప్రత్యేక బలగాలను మోహరించింది మరియు బస్తర్‌ను పోలీసు కంటోన్మెంట్‌గా మార్చింది. దురాక్రమణదారులు విదేశీ భూభాగాలపై చేసినట్లే మన బస్తర్ భూమిపై కూడా వైమానిక దాడులు చేస్తున్నారు. సమాధాన్ దమన్ యోజన కింద జరుగుతున్న ఈ క్రూరమైన దాడులను నివారించడానికి, ప్రతిఘటించడానికి, ఈ దుష్ట ప్రణాళికను తిప్పికొట్టడానికి అరన్‌పూర్ రెసిస్టెన్స్ ఆంబుష్ ఆపరేషన్‌ను నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది.

పోలీసులకు విజ్ఞప్తి : మీ మరణానంతరం మొసలి కన్నీరు కారుస్తు ప్రధాని, ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు నివాళులర్పిస్తున్నారు. ఆ దళారీ నాయకులు, ఉన్నత స్థాయి అధికారులు తమ కుటుంబ సభ్యులను పోలీసుల్లో చేర్చుకోరు. కార్పొరేట్ సంస్థల ఇష్టానుసారంగా డ్యాన్స్ చేస్తున్న ఈ తోలుబొమ్మ ప్రభుత్వాలు మిమ్మల్ని వాడుకుంటున్నాయి. నిజానికి ఈ దాడికి బాధ్యత కేవలం ఫాసిస్టు అణచివేతను అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దేశంలోని సహజ వనరులను విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాయి. కార్పొరేట్ అనుకూల విధానాలను యథేచ్ఛగా అమలు చేస్తున్నారు. వనరులను కాపాడుకోవడం కోసం ఇక్కడి ప్రజలు నీరు-అడవి-భూమి, గౌరవ హక్కుల కోసం పోరాడుతున్నారు. ప్రభుత్వాలు ప్రతి 2-3 కి.మీ.లకు కార్పొరేట్ తరగతి సేవలో నిమగ్నమై ఉన్నాయి. ఇంటర్వెల్‌లో కొత్త పోలీస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నారు. సాచింగ్ పేరుతో ఇక్కడి పోలీసుల నిర్వాకం ప్రజలపై యుద్ధం చేస్తోంది. ఈ యుద్ధంలో పాలకవర్గం మిమ్మల్నే సాధనంగా వాడుకుంటున్నది.. మీ కళ్లల్లోనే వేళ్లు విరిచేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వ మోస పూరిత విధానాన్ని అర్థం చేసుకోండి.. పోలీసు శాఖ తప్ప మిగిలిన అన్ని శాఖల్లో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వాలు కొత్త నియామకాలను ముగించాయి. అందుకే ఉన్నత చదువులు చదివినా కుటుంబాన్ని పోషించాలనే ఒత్తిడితో మీరు ఈ విభాగంలో చేరారు. మీ బలవంతం మాకు అర్థమైంది. పీడిత ప్రజలపై యుద్ధంలో ప్రభుత్వం తరపున పాల్గొనవద్దు. ప్రజల పక్షాన ఉండండనీ ఆ ప్రకటనలో పోలీస్ లను కోరుతూ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) అధికార ప్రతినిధి సౌత్ సబ్ జోనల్ బ్యూరో సమత ఒక ప్రకటన విడుదల చేశారు.

భార్య చేతిలో భర్త హతం

ఆలస్యంగా వెలుగులోకి వెలుగు చూసిన ఘోరం ...

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం మండలం గాంధీ గ్రామం పంచాయతీ మారుతీ నగర్ లో భార్య చేతిలో భర్త రుద్రాక్ష హరి విజయ్ (30) హతమైన ఘోర సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై చోడవరం స్టేషన్ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల కు చెందిన రుద్రాక్ష హరి విజయ్, తన భార్య ప్రీతి తో కలసి మారుతీ నగర్ లో నివాసం వుంటూ, చిరు ఫైనాన్స్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడని అన్నారు. వారి నివాసానికి సమీపంలో వుండే కొంత మంది వ్యక్తులతో మృతుడు భార్య ప్రీతి సన్నిహితంగా వుండేది అన్నారు. ఈ నేపథ్యంలో భార్య సెల్ ఫోన్ కు ఇతరుల నుండి అభ్యంతరకరమైన మెసేజ్ భర్త హరి విజయ్ కంట పడడంతో వారి కాపురంలో తగాదాలు మొదలయ్యాయని తెలియజేశారు. ప్రీతి తండ్రి జి.మాడుగుల కు చెందిన శంకర్రావు వారితో పాటు వుంటూ తన కుమార్తె కాపురంలో తగాదాలు చూస్తుండేవాడన్నారు. దీంతో ఈ నెల 17 రాత్రి ప్రీతి, ఆమెతో సన్నిహితంగా మెలిగే వ్యక్తులు, తండ్రి శంకర్రావులు మృతుడు విజయ్ కి మద్యం బాగా తాగించి, ఊపిరి ఆడకుండా చంపేశారు అన్నారు. దీనిపై ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు తెల్లవారితే 18 వ తేదీ ఉదయాన్నే చోడవరం నుండి జి.మాడుగుల ఆసుపత్రికి హరి విజయ్ శవాన్ని గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న సందర్భంలో పాడేరులో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానం వచ్చి వివరాలు అడగ్గా, తన భర్త విజయ్ కు గుండె నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళుతున్నామంటూ నమ్మబలికింది ప్రీతి. వివరాలు సేకరించిన పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయగా అసలు నిజాలు బయట పడ్డాయి. ఈ నేపథ్యంలో జి.మాడుగుల వైద్యులు కూడా హరి విజయ్ రెండు గంటల ముందే చంపబడ్డాడు అని నిర్ధారణ చేయడంతో పాడేరు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే హత్య జరిగినది చోడవరం ప్రాంతం కావడంతో కేసు బదిలీ చేశారు. ఈ సంఘటన లో ఇపటివరకు ఒకర్ని అరెస్ట్ చేశామని, మృతుడు భార్య ప్రీతి సెల్ ఫోన్ కాల్ డేటా తనిఖీలు చేస్తున్నామని, దీంతో అసలు హంతకులు దొరికే అవకాశం ఉంది అని పోలీసులు తెలియజేశారు. అన్యోన్య దాంపత్యం లో ప్రీతి వివాహేతర సంబంధాలే తమ కుమారుడ్ని బలి తీసుకున్నాయి అని మృతుడు విజయ్ తల్లితండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. దీనిపై దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరుతున్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-మాకవరపాలెం : మాకవరపాలెం మండలం శెట్టి పాలెం శివారు వెంకన్నపాలెం గ్రామంలో ఉరివేసుకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. కన్నూరుపాలెం గ్రామంలో ఉన్న డ్రిప్ కంపెనీలో సేల్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డి.సురేష్ శనివారం తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌చార్జ్ ఎస్సై సన్యాసిరావు తెలిపారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశపరీక్ష

విశాలాంధ్ర-కొయ్యూరు: కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జవహర్ నవోదయ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న 155 మంది విద్యార్థులకు ఎనిమిది మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని ఎగ్జామ్ చీఫ్ రామారావు తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు ఎస్సై రాజారావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ..

సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర -సీలేరు: జికేవీధి మండలం సీలేరులో మారెమ్మ తల్లి సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఏపి జెన్‌కో ఈఈ (ఓ అండ్ ఎం) ఎం.లక్ష్మీనారాయణ ప్రారంభించారు. సీలేరు యూత్ క్రికెటర్స్ వారి ఆధ్వర్యంలో స్థానిక డిఎవి పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్రా, ఒడిశా సరిహద్దు గ్రామాలకు చెందిన 22 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గంటున్నాయి. మొదటి బహుమతి రూ.20వేలు, రెండవ బహుమతి రూ.10వేలుగా నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడలు మే 7న ఫైనల్స్ జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి జెన్‌కో ఏడిఈ అప్పలనాయుడు, ఎస్సై రామకృష్ణ, సర్పంచ్ కె.వల్లీప్రసాద్, ఎంపిటిసి పిల్లా సాంబమూర్తి, డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్, వాసపల్లి అప్పారావు, నక్కా జ్ఞానేశ్వరరావు పాల్గొన్నారు.

1 నుండి ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-మాకవరపాలెం : పెద్దలు, చిన్నారులు ఉచిత వేసవి శిక్షణా శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని గౌతమిలలిత కళాశిక్షణా కేంద్రం వ్యవస్థాపకులు పి.రంగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యోగా, చిన్నారులకు పెద్దలకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కార్యదర్శి ఎం.శేషగిరిరావు మాట్లాడుతూ 1వ తేదీ నుండి ప్రారంభమై జూన్ 3వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రతీ రోజు విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు యోగా, స్పోకెన్ ఇంగ్లీషు, 2 గంటల నుండి చదరంగం నృత్యం సాయంత్రం వరకు జరుగుతుందన్నారు. నాటకాలు, స్కిట్‌లు నేర్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జిఆర్‌ఎస్‌ఎన్.రాజు, ఏపిటిఎఫ్ అధ్యక్షులు ఎన్.శ్రీరామ్మూర్తి, రమణ, బాపన్నరమేష్ పాల్గొన్నారు.

రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-మాకవరపాలెం : రైతులకు పంపిణీ చేసేందుకు భూమి హక్కు పత్రాలు సిద్ధంగా ఉన్నాయని మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జంగాలపల్లి, పిపి.అగ్రహారం, బిఎన్‌పేట గ్రామాల్లో సర్వే పూర్తి కావడంతో సుమారు 300 భూహక్కు పత్రాలు వచ్చాయన్నారు. గ్రామాల్లో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు పంపిణీ చేస్తామన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-చింతపల్లి : చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ దాహార్తిని తీర్చుకోవాలని వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు మండల కేంద్రంలో వైకాపా ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే విధంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జీకే వీధి ఎంపీపీ లు అనూష దేవి, బోయిన కుమారి, జడ్పిటిసి బాలయ్య, సర్పంచ్ పుష్పలత, ట్రై కార్ డైరెక్టర్ సుమర్ల సత్యవతి, మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, మాజీ సర్పంచ్ సాగిన దేవుడమ్మ, వాలంటీర్ల సంఘం అధ్యక్షులు వేములపూడి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

మేడే జయప్రదం చేయండి : సిఐటియు

విశాలాంధ్ర-అరకులోయ: కార్మిక దినోత్సవం మేడే జయప్రదం చేయాలని సకల కార్మికులకు సిఐటియు పిలుపునిచ్చింది. సిఐటియు అరకులోయ మండల విస్తృత సమావేశం గిరిజన సంఘం కార్యాలయంలో ఎస్. ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి బాలదేవ్ మాట్లాడుతూ మేడే ఉత్సవాలను సకల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కార్మిక హక్కులు చట్టాలు మార్చేస్తున్న నేపథ్యంలో కనీస వేతనం అమలుకై ఉద్యోగ భద్రతకై కార్మిక హక్కులు చట్టాల అమలుకై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని ఎనిమిది గంటల పని దినం కోసం కార్మిక వర్గం రక్తతర్పణ స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జే భగత్ రామ్ సిఐటియు మండల నాయకులు మగ్గన్న సింహాద్రి కొండలరావు రాజు గోవిందరావు వెంకటలక్ష్మి లక్ష్మి భవాని సంగీత మొత్తి తదితరులు పాల్గొన్నారు.

చదువు సంపద ద్వారా అసమానతలు పోతాయి

పౌరహక్కుల దినోత్సవంలో ఎంపీపీ రుత్తల



విశాలాంధ్ర-మాకవరపాలెం : చదువు ద్వారా సంపద తద్వారా సమాజంలోని అసమానతలను రూపుమాపవచ్చునని మండల పరిషత్ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం విజిలెన్స్ ఎండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు అధ్యక్షతన బూరుగుపాలెం ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పోడువ్యవసాయదారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మురుగు కాలువల విషయమై అధికారులకు గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. తహశీల్దార్ ప్రసాదరావు మాట్లాడుతూ సమాజంలో సమున్నత స్థానం కొరకు చదువుపై దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ నుండి ఎస్ఏ రహమాన్, స్థానిక ఆర్ఐ, వీఆర్వో, వాలంటీర్లు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షక నగరంగా తీర్చిదిద్దుదాం

కమిషన్ సభ్యులకు సిపి త్రివిక్రమ్ వర్మ హామీ

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: విశాఖ నగర ప్రజలు,ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీఓ),అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షక నగరంగా తీర్చి దిద్దుదామని విశాఖ నగర పోలీసు కమిషనర్ త్రివిక్రమ వర్మ అన్నారు.నగర నూతన పోలీసు కమిషనర్ గా భాద్యతలు చేపట్టిన త్రివిక్రమ వర్మను శనివారం సూర్యాబాగ్ లోని ఆయన కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.అనంతరం నగరంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పోక్సో కేసులు,బాలల అక్రమ రవాణా, అనధికార దత్తతలపై ఎఫ్ఐఆర్ ల నమోదు,విద్యా సంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల సరఫరా,బాలల అక్రమ రవాణా పైన,వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహణతో బాలల హక్కుల పరిరక్షణకు ఎటువంటి మేలు కలగనుందో ఇరువురు చర్చించారు. అనంతరం నగర పోలీసు కమిషనర్ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని బాలల హక్కుల పరిరక్షణ నగరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పోలీసు అధికారులకు సిబ్బందికి, వార్డ్ మహిళా సంరక్షణ కార్యద ర్శులకు బాలల చట్టాలు,హక్కులపై సమగ్ర శిక్షణ తరగతులు ఏర్పా టుచేసి వారిని జాగృత పరుస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ విశాఖ నగర పోలీసు స్టేషన్ల పరిధిలో జరిగే అన్ని బాల్యవివాహాలుపై ఎఫ్ఐఆర్ ల నమోదు,పిల్లలతో యాచక వృత్తి చేయిస్తున్న వారిపై కేసులు నమోదుపై ప్రత్యేక చర్యలు,బాలల హక్కుల సంరక్షణ,వారి హక్కులు కాపాడడంపై ప్రత్యేక దృష్టి నిలపాలని పోలీసు కమిషనర్ ను కోరినట్టు సీతారాం చెప్పారు. పోలీసు కమిషనర్ ను కలిసిన వారిలో లవకుశ తదితరులున్నారు.

సర్వసభ్య సమావేశంలో పనుల పురోగతి పై చర్చ

ఎమ్మెల్యే ముత్తంశెట్టి వివిధ శాఖల పనితీరుపై ఆరా

విశాలాంధ్ర-పద్మనాభం : మండలంలో మండల ప్రాంగణంలో మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ కే రాంబాబు ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంలో స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖలకు సంబంధించి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు ఆయా శాఖల అధికారులను గత సర్వసభ్య సమావేశంలో మాట్లాడిన పనుల గురించి పురోగతి గురించి మాట్లాడి ఆ యొక్క పనులు ఎంత మేర పూర్తయ్యాయో ఇంకా ఎంత మేరా అవ్వాల్సి ఉందొ అధికారులను అడిగి తెలుసుకున్నారు తర్వాత పంచాయతీ సర్పంచులు మరియు ఎంపీటీసీలు వారి పరిధిలో ఉన్న సమస్యలను సర్వసభ్య సమావేశంలో తెలియపరిచారు క్రిందిటి సర్వసభ్య సమావేశంలో పెంట నుంచి కొవ్వాడికెళ్లే రోడ్డు మరమ్మత్తుల కోసం సుమారు 50 లక్షలు అంచనా తో రూపొందించిన పనులు ఇప్పటివరకు పురోగతి సాధించలేదని ఆర్ అండ్ బి అధికారులను ఎంపీపీ ఎందుకు పనులు పూర్తవలేదని అడిగారు. వైద్య శాఖలో ఆయుష్ శాఖ వారు ప్రతివారం ఒక సచివాలయంలో క్యాంపు నిర్వహించాలని దానివల్ల ఆయుర్వేద మందులు గురించి వైద్యం గురించి ప్రజలకు తెలుస్తుందని అన్నారు విద్యుత్ శాఖ సంబంధించి మండలంలో అదనంగా రెండు విద్యుత్ స్టేషన్లను నిర్మిస్తున్నామని అదనంగా పోరాడులో మూడోది నిర్మానించడానికి ప్రాతిపదికలు జరుగుతున్నాయని విద్యుత్ శాఖ ఏఈ అన్నారు తర్వాత మండలంలో అన్ని పంచాయతీల్లో వేసవిలో ఎటువంటి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఎంపీపీ ఆదేశించారు అనంతరం స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమావేశానికి హాజరై వివిధ శాఖల పనితీరు పురోగతిని అడిగి తెలుసుకున్నారు పెండింగ్లో ఉన్నలు పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు మండలంలో 16 సచివాలయాలు గాను పది సచివాలయాలు పూర్తయ్యాయని మిగతా ఆరు సచివాలయాలు జూన్ ఒకటో తారీకు కల్లా పూర్తి చేయాలని సంబంధిత శాఖ ఇంజనీర్ కు ఆదేశాలు ఇచ్చారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణంలో మూడుఇంట ఒక వంతు మాత్రమే నిర్మాణాలు పూర్తయ్యాయని లబ్ధిదారులకు మేము ఎంత అవగాహన కల్పించినప్పటికీ నిర్మాణము వేగము తగ్గిందని ప్రజాప్రతినిధులు కలిగి చేసుకుని ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా సహకరించాలని అన్నారు. రెవెన్యూ సంబంధించి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ల్యాండ్ పులింగ్ గురించి తాసిల్దార్ను అడగగా ల్యాండ్ పులింగ్ లో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని తొందర్లోనే ఒక కొలిక్కి తీసుకొని వస్తామని ఆమె అన్నారు. అనంతరం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహాత్మా గాంధీ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. తర్వాత మండలంలో పలు పంచాయతీల్లో పలు విభాగాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సర్పంచులకు సాలువాలతో సన్మానించారు. వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు ,భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ అవంతి మహేష్ ,స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు మరియు ఎంపీడీవో, తాసిల్దార్ , సంబంధింత శాఖ అధికారులు పాల్గొన్నారు.

జగనన్న పై ప్రజల నమ్మకం ఎప్పుడు తగ్గదు

అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ

విశాలాంధ్ర-హుకుంపేట: రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ప్రజల భవి ష్యత్ మరో విధంగా శతశాతం అభివృద్ధి సాధిస్తామని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద మానమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం చివరి రోజు కావటంతో కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజక వర్గంలో 96474 గృహాల ఉండగా వాటిలో 78421 గృహాల్లో ప్రతి కుటుంబాన్ని సందర్శించి జగన్ వారి నమ్మకం తెలుసుకున్నామని తెలిపారు. దానితో పాటు 43919 మంది జగన్ ఫోన్లో మిస్డ్ కాల్ ఇచ్చారని తెలిపారు.నియోజకవర్గంలో భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు 5 ప్రశ్నలు వేసి సమాదానాలు తెలుసుకున్నామని తెలిపారు. ఈ నెల 7వ తేది నుంచి 29వ తేది వరకు విశ్రాంతి లేకుండా పని చేసిన కన్వినర్లకు,గృహసార ధులను అభినందించారు. రాష్ట్ర ప్రజలు జగన్ పై పూర్తి నమ్మకంతో ఉన్నారని దీనికి నిదర్శనం జగనన్నే మాభావిష్యత్తు కార్యక్రమంలో తెలి సిందని తెలిపారు. ఈకార్యక్రమం లో ఎంపీపీ రాజుబాబు, జడ్పీటీసీ మత్యలింగం, పెదబయలు జడ్పీటీసీ బొంజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, కో.ఆ పరేటివ్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ సర్పంచులు, ఎంపీటీసీలు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం : విశాఖ డెయిరీ చైర్మన్

విశాలాంధ్ర-మల్కాపురం : ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండుట కొరకు ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అని విశాఖ డైరీ చైర్మన్ ఏపీ ఎం ఎం ఎస్ ఎం ఈ డిసి చైర్మన్ మరియు పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు శనివారం పారిశ్రామిక ప్రాంతం 60 వార్డు, ఇందిరా కాలనీ-1 నూకాంబిక కమ్యూనిటీ హాల్ లో స్థానిక నాయకులు కోరిక మేరకు ఏ టి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ఈ శిబిరంలో120 మంది పేషెంట్లకు బిపి, ఆర్బిఎస్, ఈసీజీ ,2 డి, ఈ సి హెచ్ ఓ పరీక్షలు ఉచితంగాలినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కలిదిండి బద్రినాథ్, 62 వార్డ్ కార్పొరేటర్ బల్ల లక్ష్మణ రావు గారు, 58 వార్డ్ అధ్యక్షులు గులివిందల కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆల్ఫా. కృష్ణ , 90 వార్డు నాయకులు నమ్మి. శ్రీను ,61 వార్డ్ ఇంఛార్జి దాడి సత్యనారాయణ , జెసిఎస్ కన్వీనర్ గల్లా శ్రీను , స్టేట్ ఐటీ వింగ్ కార్యదర్శి కొల్లి నూకరెడ్డి,జి నరేష్ , గౌరీ సంఘం అధ్యక్షులు ఆదరి అప్పారావు,మార్కెటింగ్ డైరెక్టర్ రమణి, అదారి హరీశ్, అంగ రాంప్రసాద్, భీసెట్టి గణేష్, పూండి మల్లేశ్వరరావు, పొట్టి మూర్తి, నియోజకవర్గపు సోషల్ మీడియా కో కన్వీనర్ స్పందన బాబురావు, , గంటా సుందర్ రావు, మనోహర్, శంకర్, రాజేష్ మరియు 60వార్డ్ పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆర్పీలు అనుబంధం సంఘ నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, మహిళలు యువత, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి ...

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం లక్ష్మీదేవి పేటకు చెందిన వివాహిత డొంక అమ్మజి (21) శనివారం ఉదయం ఉరేసుకుని మృతి చెందినట్లు భర్త, బంధువులు చెబుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. కె.కోటపాడు మండలం గొండుపాలెం గ్రామానికి చెందిన వెంకు నాయుడు, సోములమ్మ కుమార్తె అమ్మాజి ను లక్ష్మీదేవి పేటకు చెందిన డొంక గోవింద్ తో గతేడాది మే నెలలో వివాహం చేశారు. గోవింద్ స్థానిక కేశవ స్వామి గుడి వద్ద టిఫిన్ కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. భార్య భర్తలు అన్యోన్యంగా వున్నప్పటికీ, మృతురాలు అమ్మాజీ అమాయకత్వాన్ని అలుసుగా చేసుకుని ఆడపడుచు, ఆమె కూతురు, తోటికొడలు, అత్త మామలు వేధిస్తుండేవారని ఆమ్మాజి బంధువులు తెలియజేశారు. క్రిందటి వారం లో అమ్మజీ కు బాగా లేదని, పుట్టింటికి తీసుకు వచ్చి, ఆమె తోటి కోడలు, ఆడ పడచులు రోడ్ పైనే వదలి వెళ్లిపో యారని తెలిపారు. అమ్మాజి మృతి పై ఆమె భర్త, ఆడపడుచు, బావ, అత్త మామలు వేర్వేరు విధాలుగా చెబుతున్నారని, ఉరి పోసుకున్న ఆమెను పోలీసులు రాకుండా ఎందుకు దించి శవ ఏర్పాట్లు చేశారని వారు ప్రశ్నిస్తున్నారు. దీనిపై మృతురాలు అమ్మాజి తల్లి తండ్రులు, బంధువుల నుండి ఫిర్యాదు అందుకున్న పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, స్టేషన్ సి.ఐ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

పూర్తి చేసిన వారికి 10 రోజుల్లో డబ్బులు

హౌసింగ్ డీఈఈ మోహన్ రావు

విశాలాంధ్ర -హుకుంపేట: వైఎస్ఆర్ గృహ నిర్మాణం పథకంలో ఇళ్లు పూర్తి చేసిన వారికి 10 రోజుల్లో తమ ఖాతాల్లో డబ్బులు పడుతు న్నాయని హౌసింగ్ డీఈఈ మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం మండ లంలో బోడ్డపుట్టు పంచాయతీ కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్నగృహ లను పరిశీలించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 21-22 గ్రామీణ గృహ నిర్మాణం పథకం ద్వారా 4206 గృహాలు మంజూరు కాగా 3749 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని మిగిలిన 457 గృహాలు నిర్మాణాలు లబ్ధిదారులతో చర్చించి అవగాహన కల్పించామని తెలిపారు.గృహని ర్మించిన 10 రోజుల్లోను రూ"1లక్ష 80వేలు రూపాయలు వెంటనే పొంద వచ్చని పేర్కొన్నారు. గ్రామా ల్లో క్షేత్రస్థాయిలో సచివాలయ ఇంజనీర్లు,గృహ నిర్మాణశాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు పథకంపై ప్రజలకు వివరించి నిర్మాణాలు పూర్తి చేసేల చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు. ..

రమణమూర్తికి షిప్‌యార్డ్ కార్మికుల సన్మానం



విశాలాంధ్ర -మల్కాపురం: హిందూస్తాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎంవి రమణ మూర్తి కి శనివారం ఉద్యోగ విరమణ చెందడం తో శనివారం యూనియన్ ఆఫీస్ లో షిప్ యార్డ్ కార్మికులు ఘనంగా సన్మానం చేసారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షులు చంటిబాబు, గౌరవ అధ్యక్షులు రమణమూర్తి గారు మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం లో యాజమాన్యం తో రాజీలేకుండ పోరాడి కార్మికుల మన్ననలు పొందారని తెలియజేస్తూ భవిష్యత్ లో కూడా కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి ఉద్యోగ విరమణ చెందిన ప్రధాన కార్యదర్శి రమణమూర్తి సూచనలు, సలహాలు తీసుకుంటూ భవిష్యత్ లో షిప్ యార్డ్ కార్మికుల కు మరింత మేలు జరిగేలా కృషి చేస్తామని తెలియజేసారు. ప్రధాన కార్యదర్శి రమణమూర్తి మాట్లాడుతూ భవిష్యత్ లో షిప్ యార్డ్ కార్మిక వర్గానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు కార్యకర్తలు, షిప్ యార్డ్ యావత్ కార్మికవర్గం పాల్గొన్నారు.

పోలీసు వారి ఆధ్వర్యంలో బోరుబావులు తవ్వించే కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-సీలేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసువారి ఆధ్వర్యంలో సీలేరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుప్పులవాడ పంచాయతీ గొరిలోవ, దారకొండ పంచాయతీ కమ్మరితోట గ్రామాలలో ఉచితంగా కరెంటు బోరుబావులను తవ్వించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీలేరు ఎస్సై జె.రామకృష్ణ భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రజలు వేసవికాలంలో నీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా చొరవతో చింతపల్లి ఏఎస్పి కె.ప్రతాప్‌శివకిషోర్ పర్యవేక్షణలో జీకే విధి సిఐ జి.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ బోరు బావులు తవ్వించి వారికి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సురేష్, దుప్పులపాడు సర్పంచ్ కేలెబు కుమారి పాల్గొన్నారు.

తాగునీరు,పరిశుభ్రంపై దృష్టి పెట్టాలి

జిల్లా పరిష్యత్ సీఈవో సత్యనారాయణ

విశాలాంధ్ర-హుకుంపేట: రానున్న ఎండకాలంలో తాగునీటి సమస్య గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా ముందుగానే చర్యలు తీసుకోవలని జిల్లా పరిష్యత్ సీఈవో సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలో కులపాడు, తడిపుట్టు, గడుగుపల్లి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు, మరమ్మతులు, తాగునీటి పథకాల వినియోగం మరమ్మతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండకాలంలో తాగునీటి సమస్య రాకుండా తాగునీటి వనరులను బాగు చేయాలని లేని ప్రదేశాల్లో బోర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రం మెరుగుప మెరుగుపరచాలని ఆయన కోరారు. అంగన్వాడీ భవనాలు మరమ్మతు లకు గురైన వాటిని గుర్తించి బాగు చేయాలని అదేశించారు. పంచాయ తీ కార్యదర్శులు వీటిపై బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ రమేష్బాబు, ఈవోపీఆర్డి పరుశురాం తదితరులు పాల్గొన్నారు. ..